తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం, 24 మే 2024 | పేజీల్-12

## బగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- 25న తుఫానుగా మారే అవకాశాలు
- అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి
- వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్,మే23:** పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని, శనివారం నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం వాతావరశాఖ తెలిపింది. ఈ నెల 25న

మిగతా 2లో..

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం







### మణికొండలో అక్రమంగా నిర్మాణాలు

- ఫిర్యాదుల మేరకు నిర్మాణాల కూల్చివేత
- అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు
- టౌన్ ప్లానింగ్ అధికారి సంతోషసింగ్
- అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం
- మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్

మణికొండ(ప్రజాజ్యోతి):

గతంలో ఏం జరిగింది?.. ప్రస్తుతం ఏం జరగబోతుంది?.. అనేదే ప్రామాణికంగా తీసుకోవాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేదిలేదని ఆయన హెచ్చ్బరించారు. ఎవరు కూడా అక్రమ నిర్మాణాలను చేపట్టరాదని, ఒకవేళ చేపట్టిన యెడల కచ్చితంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. కాగా.. అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారి సంతోషసింగ్ ఉక్కుపాదం మోపారు. మానికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు గురువారం మున్సిపల్ అధికారులు అక్రమంగా వెలిసిన నిర్మాణాలను బందోబస్తుతో కూల్చివేతలు చేపట్టారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి రోడ్ నెంబర్ 29లో అనుమతులకు మించి ఉన్న అంతస్తులను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి సంతోషసింగ్ మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదన్నారు. అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# బియ్యం టెండర్లలో అవకతవకలు నిజం

- అనుయాయులకు కట్టబెట్టింది నిజం
- అందుకే మంత్రి ఉత్తమ్ సమాధానం ఇవ్వడంలేదు
- ఆధారాలతోనే మాట్లాడుతున్నానని
- మహేశ్వర్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మే23:**

సన్నబియ్యం టెండర్ల విషయంలో తన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, మంత్రి ఉత్తమ్ తన అనుయాయులకు టెండర్లు కట్టబెట్టారని మరోమారు బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉత్తమ్ స్పందన కోసం బుధవారం పొద్దుపోయేదాకా ఎదురు చూసిన.. నేను వాస్తవాలు చెప్పాను కాబట్టే ఉత్తమ్ మొహం చాటేశారని వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏం చేయాలో తెలియక నాపై పోలీస్ కేసు పెట్టించారని, ఉత్తమ్‌కు చేతనైతే బహిరంగ చర్చకు రావాలన్నారు. లేదా సిట్టింగ్ జడ్జితో కమిటీ వేసిన సరే సాక్ష్యాధారాలతో నిరూపించ డానికి రెడీ గా ఉన్నానని, సివిల్ సప్లై లో ఉన్న అవకతవకలు ఏ విధంగా సరి చేస్తారో చెప్పాలన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టమంటే పెట్టానని

మిగతా 2లో..



## తెలంగాణ ఇచ్చిన సోనియాపై విమర్శలా?

### తెలంగాణను జీతాలు ఇవ్వలేని దుస్థితికి తెచ్చారు
### బిఆర్ఎస్ నేతలపై మండిపడ్డ పరిగి ఎమ్మెల్యే

**హైదరాబాద్,మే23:** బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీశ్ రావుపై పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోనియా గాంధీని ఆహ్వానిస్తే తప్పేమిటని నిలదీశారు.



మిగతా 2లో..

# బియ్యం టెండర్లలో అవకతవకలు నిజం

మొదటిపేజీ తరువాయి..

జగ్గారెడ్డి చెబుతున్నారని, సివిల్ సప్లై మీద జగ్గారెడ్డికి అవగాహన ఉండొచ్చు అని ఆయన మండిపడ్డారు. పోలీస్ కేసుల వల్ల సమస్య పరిష్కారం కాదని, 25- 1-24 న ఇచ్చిన జీవో లో స్పష్టంగా టెండర్ ప్రాసెసింగ్ చేయాలని చెప్పారన్నారు. అదే రోజు గ్లోబల్ టెండర్ పిలిచారని, గ్లోబల్ టెండర్ కోసం వివిధ రాష్ట్రాల నుంచి కొంత మంది వచ్చింది నిజం కాదా..? అదే రోజు కొంత మంది మిల్లర్లను పిలిచి ఏం చేశారో అధారాతో బయట పెట్టమంటారా..? కమిషన్ చౌహాన్, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు చెప్పాలన్నారు. క్వింటాలుకు 216 రూపాయాలు రైస్ మిల్లర్లు ఇవ్వాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేసింది నిజం కాదా..? అని ఆయన ప్రశ్నించారు. మీరు చేసిన వసూళ్ల అరాచకం బయట పెట్టమంటారా..? అని ఆయన అన్నారు. అంతేకాకుండా..'ఉత్తమ్ కు దమ్ము ధైర్యం ఉంటే చర్చకు ఎందుకు రావడం లేదో చెప్పాలి. పోలీస్ కేసులకు, లీగల్ యాక్షన్లకు భయపడే వాడు కాదు ఏలేటి. కాలేజీలను, కోట్ల ఆస్తులను వదులుకొని రాజకీయాలపై మక్కువతో రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని.. 35 లక్షల మెట్రిక్ టన్నుల మీద 216 రూపాయలు వసూళ్లు జేస్తే 8 వందల కోట్లు వసూళ్లు చేశారా లేదా..? 60 రోజులవుతున్న ధాన్యాన్ని ఎందుకు లిఫ్ట్ చేయడం లేదు. ధాన్యాన్ని లిఫ్ట్ చేయకపోతే టెండర్లు తీసుకున్న కంపెనీలు ఏం చేస్తున్నట్టు..? 1 లక్ష మెట్రిక్ టన్నులకు పైగా బియ్యాన్ని క్వింటాలుకు 2259 రూపాయలకు అమ్మి, 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని క్వింటాల్ కు 5 వేల 700 పెట్టీ కొనడం వెనక మతలబు ఏంటో చెప్పాలి. ఒక్కొక్క చిట్టా మొత్తం విప్పుతా, నా దగ్గర పూర్తి సమాచారం ఉంది..' అని మహేశ్వర్ రెడ్డి అన్నారు.



## బగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి..

తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలు ఉన్నాయని.. 26 నాటికి పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాను చేరుతుందని పేర్కొంది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు విస్తరించాయి. ఈ క్రమంలో తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, హన్మకొండ, జనగామ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక శనివారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

## తెలంగాణ ఇచ్చిన సోనియాపై విమర్శలా?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ కాళ్లు మొక్కలేదా అని నిలదీశారు. ఇప్పుడు ఏ హోదాలో సోనియా గాంధీని దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నారని మాట్లాడటం సరికాదని సూచించారు. సోనియాగాంధీ దయ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. యువకుల ఆత్మహత్యలు చూసి, బీడు బారిన ప్రాంతానికి నీళ్ళు ఇవ్వాలని, నిధులతో తెలంగాణ సస్యశ్యామలంగా ఉండాలని ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని తేల్చిచెప్పారు. తెలంగాణ బాధ చూడలేక రాష్ట్రం ఇస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువెళ్ళారని బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. సోనియా గాంధీని తెలంగాణ దేవతగా ప్రజానీకం గౌరవిస్తున్నారని రామ్మోహన్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ వ్యతిరేకులకు విందు భోజనాలు ఏర్పాటు చేసింది మీరు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తులను మంత్రివర్గంలోకి తీసుకున్న ఘనత మీది..? బీజేపీ, సుష్మా స్వరాజ్ తెలంగాణ ఏర్పాటు విషయంలో సోనియా గాంధీని ప్రశంసించారని రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చిందని రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. న్న వడ్లతో బోనస్ ప్రారంభించి.. దొడ్డు వడ్లకు కొనసాగిస్తామని రామ్మోహన్ రెడ్డి తేల్చి చెప్పారు. ఎక్కడ కూడా సీఎం రేవంత్, మంత్రులు దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వమని చెప్పలేదన్నారు. మహేశ్వర్ రెడ్డి దగ్గర ఆధారాలు కాదు ఎన్ని టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందనే డాటా కూడా తప్పుగా ఉందని మండిపడ్డారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర

### వైభవంగా అమ్మవారి కల్యాణ మహోత్సవం
### బారులు తీరిన భక్తులు
### అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కలు సమర్పణ

**హుస్నాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర గురువారం అత్యంత వైభవంగా





ప్రారంభం అయింది. శ్రీ రేణుక ఎల్లమ్మ జాతరలో భాగంగా శ్రీ అమ్మవారి కళ్యాణం పురస్కరించు ఉదయం మహా గణపతి పూజ పుణ్యాహవాచనం నిర్వహించారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం సందర్భంగా మునిసిపాలిటీ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో చైర్పర్సన్ ఆకుల రజిత, కౌన్సిలర్లు పట్టు వస్త్రాలు అమ్మవారి సమర్పించడం జరిగింది. కళ్యాణ మహోత్సవంలో భాగంగా గౌడ కులస్తులచే భాషికాలు కట్టడం జరిగింది. బైండ్ల పంబాల వారు అమ్మవారి కథ సిద్దయాగం చెప్పడం జరిగింది. దేవస్థానం చైర్మన్ పూదరి అరుణ లక్ష్మీనారాయణ దంపతులు శ్రీ అమ్మవారికి లక్ష రూపాయలు విలువైన బంగారం మంగళ సూత్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కిషన్ రావు, స్థానిక కౌన్సిలర్ పున్న లావణ్య సది, గౌడ సంఘం నాయకులు చైర్మన్ పూదరి లక్ష్మీనారాయణ, ధర్మకర్తలు సమ్మయ్య, పచ్చిమట్ల స్వప్న, జగదీశ్వర్, బత్తిని లక్ష్మయ్య గౌడ్, నమిలిగొండ రాజయ్య, పూదరి చంద్రమౌళి గౌడ్, గడిపే వీరయ్య, ఆలయ అర్చకులు తాటికొండ పరమేశ్వర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి కోపం..ప్రయాణం భయం

పాపన్నపేట,మే 23(ప్రజాజ్యోతి):

ప్రకృతి కోపంతో అకాల వర్షాలు,ఈదురు గాలులతో పాపన్నపేట మండల ప్రజలు,రైతులకి ఇబ్బందులు ఎదురయ్యాయి.గురువారం సాయంత్రం యూసుఫ్ పేట,కుర్తివాడ,అబ్లాపూర్,పాపన్నపేటతో పాటు పలు గ్రామాల రోడ్డు పై,ప్రధాన రహదారులపై చెట్లు,విద్యుత్ స్తంభాలు విరిగిపడి జనజీవనానికి కష్టాలు తప్పలేదు.ప్రయాణం నరకానికి దారిలా మారింది.!ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయం గుప్పెట్లో తమ ప్రయాణాన్ని కొనసాగించారు.పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.




## నేటి వ్యవస్థ పరిరక్షణకు బుద్ధుని బోధనలు ఎంతో అవసరం

### హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్

హుస్నాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణం లోని విద్యా వాణి ఉన్నత పాఠశాలలో 23 మే గురువారం బుద్ధుని 2587వ జయంతి సందర్భంగా ప్రగతిశీలులు అభ్యుదయ వాదుల ఆధ్వర్యంలో బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ అసమానతలు అంతరాలు వివిధ సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత వ్యవస్థను మార్చడానికి ప్రత్యామ్నాయ వ్యవస్థను రూపకల్పన చేయడానికి బుద్ధుని బోధనలు చాలా తోడ్పడుతాయని వాటి అవసరం ఎంతో ఉందని అన్నారు. మతం ముసుగులో కొనసాగుతున్నటువంటి నేటి వ్యవస్థను నిర్వీర్యం చేసి మనిషి కేంద్రంగా మానవతా విలువల పునాదిగా అంతరాలు లేని వ్యవస్థ ఏర్పాటు చేయడానికి బుద్ధుని బోధనలు ప్రస్తుత వ్యవస్థను మార్చడానికి తోడ్పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు బుద్ధుని బోధనలు అధ్యయనం చేయడం, సమాజాన్ని పరిశీలించడం ద్వారా ఆ వైపుగా దృష్టి సారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతరాలు వర్ణ వ్యవస్థను నిరసించి మనుషులందరూ సమానమే అనే మహోన్నత ఆశయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. నిజంచేసి కోరికల బారిన చిక్కి దుఃఖం వైపు మనిషి పయనించకుండా ప్రకృతి నియమావలికి అనుగుణంగా జీవించాలని బోధించిన ఆ మహనీయుని బోధనలు నేటికీ ఏనాటికైనా ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ బాధ్యులు వడ్డేపల్లి మల్లేశం, ఇల్లెందుల లక్ష్మణ్ గౌడ్, పొన్నాల ఫ్రాన్సిస్, నాంపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై పడిన చెట్లను తొలగించాలి



**శాయపేట మే 23 ప్రజాజ్యోతి:** మండలంలోని కుమ్మరి వాడనుండి కొత్తగట్టు సింగారం నుండి వెళ్లే దారి చెట్ల పొదలతో మూసుకుపోయింది. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి రోడ్డు ప్రక్కల ఉండే చెట్లు విరిగి రోడ్డుకు అడ్డంగా నిలిచిపోయాయి,దీంతో రోడ్డు దారి కనిపించకుండా పోయింది. రోడ్డుకి ఇరువైపులా పొదలు పెరిగి దారి కనిపించని స్థితికి చేరింది. అటువైపు వెళుతున్న వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తీసివేయాలని. రైతులు వాహనదారులు కోరుతున్నారు.

# ఆసియా జ్యోతి గౌతమ బుద్ధుని ఘనంగా జన్మదినోత్సవం



**సంగెం, మే 23,(ప్రజా జ్యోతి)** నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బియస్ ఐ నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం గౌతమ బుద్ధుని జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గౌతమ బుద్ధుని చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించడం జరిగింది ఒకటి. నేపాల్ లోని లుంబిని వనంలో శుద్ధోద్ధానుడు. మాయా దేవి దంపతులకు బుద్ధుడు జన్మించినాడు. బుద్ధుని అసలు పేరు సిద్ధార్థుడు. దుఃఖానికి కారణం కోరికలు. కోరికలను జయించాలని. అహింస మార్గంలో నడవాలని, సత్యమునే పలకవలెను. అబద్ధం ఆడరాదు. అనే సిద్ధాంతం కోసం కృషి చేసిన మహనీయుడు. బుద్ధగయ లో ఒక బోధి వృక్షం కింద తపస్సు చేయడం జరిగింది. బుద్ధుడు కొన్ని వేల మందికి తాను నమ్మిన సిద్ధాంతం గురించి వివరించాడు. ఖుషి మహానగరంలో మహాపరి నిర్వహణ%శీ% జరిగింది.తాను చెప్పిన సిద్ధాంతమును మౌర్య చక్రవర్తి అశోకుడు బౌద్ధమతం స్వీకరించి. బుద్ధుని మార్గంలో తాను చెప్పిన సిద్ధాంతాలను తన రాజ్యంలో ప్రచారం చేశాడు. ఆ తర్వాత భారత రాజ్యాంగ నిర్మాత . భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా తన అనుచరులతో బౌద్ధమతం స్వీకరించడం జరిగింది. బుద్ధుని మార్గంలో తాను చెప్పిన సిద్ధాంతాలను ప్రతి వ్యక్తి తన జీవితంలో ఆచరించి ఆదర్శంగా నిలవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరి . వెంకటేశ్వర్లు. జిల్లా ఉపాధ్యక్షులు. మాదారపు. మాణిక్యం. నెక్కొండ మండల శాఖ అధ్యక్షులు ఈదునూరి. యాకోబు. సీనియర్ నాయకులు. కొంగర. సూర్యారావు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి . దళిత రత్న. వద్దూరి కుమారస్వామి. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. దళిత రత్న. తాటికాయల. యాకయ్య . ఇటికాల సంజీవ, రమేష్. మందుల కవి, పరమాత్మ. కానుకుర్తి. శ్రీనివాస్. ఈదునూరి. క్రాంతి కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి



**మరిపెడ,మే 23(ప్రజా జ్యోతి):** నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా వర్ధన్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలో ఖమ్మం వరంగల్ నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల. ప్రేమేందర్ రెడ్డి గెలుపుకై నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవీ కోసం పార్టీలు మారేది ఒకరైతే, పదవి కోసం ప్రత్యర్థులను తిట్టేది మరొకరిని అన్నారు. విద్యార్థి దశ నుండి పార్టీ కోసం, దేశం కోసం పనిచేస్తూ, దేశ సేవ చేయడానికి పనిచేస్తున్న ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలదే అని అన్నారు. ప్రతి కార్యకర్త పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటువేయాలని కోరాలని, డోర్నకల్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తేవాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు, డోర్నకల్ ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ కొండాపురం జగన్, డోర్నకల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే భూక్యా సంగీత, బుల్లెట్ కృష్ణ, మండల అధ్యక్షులు లింగ నాయక్, రమేష్,జగన్ నాయక్, భరత్ గౌడ్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రంగంలో యువతరాణించాలి

## – టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్



**నాగర్ కర్నూల్ జిల్లా( ప్రజా జ్యోతి ప్రతినిధి) మే 23** మీడియా రంగంలో యువతరాణించినప్పుడే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయని టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర సహాయ కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్లా ఖాన్ అన్నారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 19 టీవీ కార్యాలయంలో ఆ టీవీ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 19 టీవీ ని స్థాపించి ఆరేళ్లుగా ఒక టీవీ ఛానల్ నడపడం పట్ల 19%జ% సీఈవో శేఖర్ ను అభినందించారు. మీడియా రంగంలో యువత రాణించినప్పుడే సమాజం లో మార్పులు సాధ్యమవుతాయన్నారు. చిన్న వయసులో శేఖర్ 19 టివి అనే కేబుల్ ఛానల్ ను స్థాపించి రాణిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. ఒక కేబుల్ న్యూస్ టీవీ ని నిర్వహించడం అంటే శ్రమతో కూడికున్న అంశం అన్నారు. ఎప్పటికప్పుడు సాటిలైట్ ఛానల్ లకు సమానంగా వార్తలను అందిస్తూ సొంతంగా స్టూడియోను ఏర్పాటు చేసుకొని వార్తలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు టి యు డబ్ల్యూ జే హెచ్ 143 జాతీయ నాయకుడు జెమిని సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 6 టీవీ శ్రీను, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు (తే0జు) జిల్లా అధ్యక్షుడు ఖానాపురం ప్రదీప్ లతోపాటు సీనియర్ జర్నలిస్టులు రామ్ లక్ష్మణ్, అహ్మదుల్లా ఖాన్, ఎండీ.సాదిక్ తదితరులు ఉన్నారు.

# మతిస్థిమితం లేక మహిళ మృతి





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** మతిస్థిమితం సరిగ్గా లేక నీటిలో పడి పైపులో ఇరుక్కపోయి గుర్జాల సుజాత అనే మహిళ మృతి చెందిన సంఘటన గురువారం క్రిష్ణా మండలంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా క్రిష్ణా మండల కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి కింద టన్నెల్ పైపులో గుర్తుతెలియని మహిళ శవం పడి ఉందని అందాజ ఉదయం 9 గంటల ప్రాంతంలో క్రిష్ణా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళ శవాన్ని పరిశీలించగా మాగనూర్ మండలం వడ్వాట్ గ్రామానికి చెందిన గుర్జాల సుజాతగా గుర్తించారు. గురజాల సుజాత అనే మహిళ మతిస్థిమితం లేకపోవడంతో ఇంటి నుంచి బయటికి వచ్చి చుట్టుపక్కల గ్రామాలు తిరుగుతూ ఉండేదని క్రిష్ణా మండల కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి కింద ఉన్న నీటిలో ప్రమాదవశాత్తు పడి పైపులో ఇరుక్కుపోవడంతో మృతి చెందింది. మృతురాలి అత్త సావిత్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నవీన్ తెలిపారు.

# ప్రజాజ్యోతి వార్తకు స్పందించిన డిడబ్ల్యూఓ



ప్రజాజ్యోతి

అంగన్వాడి సెంటర్లలో కుళ్ళిన కోడిగుడ్ల సరఫరా...?



**నవాబుపేట్ మే 23 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామంలో అంగన్వాడి సెంటర్ రొండు లో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకి ఇచ్చే గుడ్లపై గురువారం ప్రజా జ్యోతి దిన పత్రికలోని ప్రచురించిన వార్తపై జిల్లా అధికారిని డి డబ్ల్యు ఓ జ్యోతి పద్మ గురువారం నాడు ఎల్లకొండ గ్రామంలోని అంగన్వాడి రొండు సెంటర్ లో విచారణ జరిపారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చి గుడ్లను పరిశీలించారు, పిల్లలకి అందించే పౌష్టికాహారాన్ని మరియు పిల్లల వస్తువులను ఎప్పటికప్పుడు జాగ్రత్త వహించాలని సూచించినట్లు తెలిసింది. ఈ గుడ్లకు సంబంధించిన విచారణలో అంగన్వాడీ టీచర్ కు మండల సుపర్వేజర్ కు ఇలాంటి సంఘటన మరలా జరగకుండా చూసు కోవాలని సూచించినట్లు సమాచారం ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే ఉపేక్షించేది లేదు అన్నట్లు తెలిసింది.

# కన్నులపండుగగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

## – స్వామివారికి గండజ్యోతులు మోసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 23 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ ప్రాంగణంలో వేద పండితులు అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం తెల్లవారుజామున 5 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రభోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9:45 నిమిషాలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో వేలాదిమంది భక్తుల మధ్య శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి కళ్యాణం అనంతరం వివిధ గ్రామాల నుంచి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులు ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి తలపై గండ జ్యోతులు మోసుకొని గోవింద నామాలు స్మరిస్తూ ఆలయం చుట్టు ప్రదర్శనలు చేసి స్వామివారికి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి బ్రహ్మోత్సవాలకు మఖ్తల్ నియోజకవర్గంతో పాటు పక్క రాష్ట్రాలైనా కర్ణాటక,బెంగళూరు, మహారాష్ట్ర,పూణే బొంబాయి నుంచి భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో రేపు అనగా శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు స్వామివారి రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఇట్టి రథోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తెలిపారు.

# నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

**మౌలాలి, మే 23, (ప్రజా జ్యోతి):** 33/11 కెవీ వినాయక్ నగర్ దేవి నగర్ ఫీడర్‌లో మెయిం టెనెన్స్ పనులు కారణం గా ఈ నెల 24 వ తేదీ వినాయక్ నగర్ ఏఈ జి. సుమన్ క్రిస్టినా తెలిపా రు. కృపా కాంప్లెక్స్, శ్రీ కృష్ణ నగర్, సీతారాం నగర్ (పి), దేవి నగర్, సైనిక్ నగర్, రామబ్రహ్మ నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 12:30 గంట ల వరకు విద్యుత్ సరఫ రా నిలిపి వేయనున్నా రు. అదే విధంగా డైట్ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మ లను తొలగింపు పనులు కార ణంగా ఎల్ బీ నగర్ (భాగం), వినాయక్ నగర్ బ్లాక్2, దినకర్ నగర్ భాగం, ఓల్డ్ నేరేడ్‌మెట్ , న్యూ విద్యానగర్, కేశవ నగర్, డైట్ కళాశాల, దేవి నగర్ భాగం, భగత్ సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నామని తెలిపారు. ఈ అసౌక ర్యాన్ని గుర్తించి విద్యుత్ వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించా లని ఏఈ కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీ

# అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవం

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**నందిగామ, మే 23(ప్రజాజ్యోతి)** కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో గురువారం శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మామిడి శామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కొమ్ము కృష్ణ, పాసుల బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పూడిక తీత పనులు త్వరితగతిన

# పూర్తిచేయాలి: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మీ



**మౌలాలి, మే 23, (ప్రజా జ్యోతి):** రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొ ని నాలా పూడిక తీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వినాయ క్ నగర్ డివిజన్ కార్పొరే టర్ క్యానం రాజ్యలక్ష్మీ అన్నారు. గురువారం ఆమె, డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ రోడ్ నెంబర్ 7 లో చేపట్టిన డిసిల్టింగ్ పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. డ్రైనేజీ కాల్వలో నూ, ఓపెన్ నాలాలలో చెత్త కుప్పలను వేయరా దని స్థానిక ప్రజలకు సూచించారు. డివిజన్ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీపడకుండా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాంతాల్లో ఆయా అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. వరద ముంపు సమస్యలు పున రావృతం కాకుండా బాక్స్ డ్రైనేజీ పనులను త్వరి తగతిన పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాం తాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధి కారులు ముందస్తు చర్య లు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఓం ప్రకాష్, నాయకులు సాయి సురేష్,గోపాల్, శివ ప్రసాద్, శివ,కాలనీ వాసులు హేమంత్, సృజన్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఏరులై పారుతున్న మురుగు నీరు..!

## – పట్టించుకోని సంబంధిత అధికారులు



**నందిగామ, మే 23(ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రంలోని 5వ వార్డులో మురుగు నీరు పారుదల వ్యవస్థ ఆదాస్థ ఆద్యానంగా గత కొన్ని నెలలుగా డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో కాలనీలో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచిపోయింది. కాలనీ లో మురుగునీరు తో పాటు దోమలు పెరిగిపోయాయి. మలేరియా, డెంగ్యు విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చేర్యాలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సర్వేశ్వరాంబిక శివ

# యోగి స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ సుదర్శన హోమం




**వట్పల్లి,మే23(ప్రజాజ్యోతి):** వట్‌పల్లి మండలం దుద్యాల గ్రామం శ్రీ సర్వేపురం సంస్థాన్ శ్రీగిరి శేషాద్రినాథ హరిహర మహా క్షేత్రంలో శివ యోగి స్వామి ఆద్వర్యంలో శ్రీ లక్ష్మీ సుదర్శన హోమం గురువారం ఘనంగా జరిపించారు. 41 మంది మహారాజశ్రీ దంపతులతో లోక కళ్యాణార్థం విశ్వశాంతి కోరుతూ సకల జన భక్తుల శ్రేయస్సు కోరుతూ శ్రీ శ్రీ శ్రీ సర్వేశ్వరాంబిక శివయోగి స్వామీజీ పర్యవేక్షణలో హోమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు విజయ్ స్వామి వైదిక బృందం భక్తులచే పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థప్రసాదాలు మహదాశీర్వచనాలు అందజేశారు.

# పశు సంపదను కాపాడండి

- రేగడి దోసాడ పశువైద్య అధికారి డాక్టర్ చెంద్రశేకర్ రెడ్డి

పశువులలో గొంతువాపు, జబ్బవాపు,

వ్యాధి నివారణ టీకాలు, జీవాలలో చిటుక వ్యాధి నివారణ టీకాలు





**షాబాద్ (ప్రజా జ్యోతి(23.05. 2024)** పశుసంపదను కాపాడుకునేందుకు రైతులు వాటికి వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని రేగడి దోసాడ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు గురువారం షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ, కక్కుర్, హైతబాద్ రేగడి దోసాడ గ్రామాలలో పశువులలో గొంతువాపు, జబ్బవాపు, వ్యాధి నివారణ టీకాలు, జీవాలలో చిటుక వ్యాధి నివారణ టీకాలు తీయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గొర్రెలకు, మేకలకు చిట్టుక వ్యాధి రాకుండా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని రైతులకు సూచించారు గొర్రెలు మేకలు అనారోగ్యానికి గురి కాకుండా ప్రభుత్వం ఏడాదిలో రెండు సార్లు విడుతలు చిట్టుక వ్యాధి నివారణ టీకాలు చేసే కార్యక్రమం నిర్వహిస్తుంది అన్నారు రైతులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ

- రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- మండల వ్యవసాయ అధికారి తులసి



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం పరిధిలోని ముడిమ్యాల పిఎసిఎస్ నందు ఈ వానాకాలం సీజన్ కు 60 శాతం సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు జనుము జిలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి తులసి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జనుము - 240 క్వింటాళ్ళు, జీలుగ - 8.7 క్వింటాళ్ళు వచ్చాయన్నారు. రైతులు జనుములు 40 కిలోల బస్తా సబ్సిడీ పోను 1448/- రూపాయలన్నారు. జీలుగ - 30 కిలోల బస్తా 1116/- రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. మండలంలోని అవసరం ఉన్న రైతులు పట్టా పాసు పుస్తకం జిరాక్స్,ఆధార్ జిరాక్స్ కాపీలు సంబందించిన రైతు వేదిక నందు శుక్రవారం ఉదయము 9.30 నిమిషాలకు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర పర్మిట్ పొంది.పిఎసిఎస్ ముడిమ్యాల్ నందు విత్తనాలు తీసుకోవాలన్నారు. రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోలన్నారు. చేవెళ్ల వ్యవసాయ శాఖ అధికారి తులసి గ్రామాల వారిగా రైతు వేదిక వివరాలను వివరించారు.1 చేవెళ్ల రైతు వేదిక చేవెళ్ల , కేసారం, మల్కాపూర్, కుమ్మెర, ముడిమ్యాల, రావుల పల్లి, న్యాలట, దామరగిద్ద 2 కందవాడ రైతు వేదిక కందవాడ, గుండాల, అల్లవాడ, పామెన 3 ఖానాపూర్ రైతు వేదిక ఖానాపూర్, రేగడిఘనపూర్, చన్వెల్లి, దేవరంపల్లి, కిస్తాపూర్, నాయించేరు,బస్తే పూర్, మీర్జగూడ, అంతారం 4 కమ్మెట రైతు వేదికలి దేవునీ ఏర్రవల్లి, ఇబ్రహీంపల్లి, ఊరెల్ల, గొల్లపల్లి, కమ్మెట, ఎన్కేపల్లి, ఈర్లపల్లి 5 ఆలూర్ రైతు వేదిక ఆలూర్1, 2, 3, కౌకుంట్ల, తల్లారం, తంగడపల్లి, నౌలాయిపల్లి, హస్తేపూర్

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**(తలకొండపల్లి మే/ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండల పరిధి మాదాయ పల్లి గ్రామానికి చెందిన గుళ్ళ బాలయ్య అనారోగ్యంతో రోజు ఉదయం మరణిచిన. విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు. సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి,భయ్యా యాదయ్య,రామస్వామి, యాదయ్య, రఘురాములు, వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు 3,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి,భయ్యా యాదయ్య,రామస్వామి, యాదయ్య, రఘురాములు, వెంకటయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చేవెళ్ల మే 23(ప్రజా జ్యోతి):** విలువలతో కూడిన విద్య నేర్చుకుని సమాజాభివృద్ధి లో భాగస్వాములు కావాలని గణిత శాస్త్రం ఉపాధ్యాయులు శారద తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004-06 సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో చదువుకున్న విద్యార్థులంతా గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 18 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం తో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా అప్పట్లో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అంతకు ముందు పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఆనందం వ్యక్తం చేశారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్వవిద్యార్థులు సంతోషంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు శారద మాట్లాడుతూ.... చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. తమ పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వకపోయిన మంచి చదువులు చెప్పించాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలన్నారు. అప్పటికి ఇప్పటికి చాలా మార్పులు వచ్చాయన్నారు. కష్టపడితే ఫలితం వస్తుందన్నారు. జీవితంలో మరింత అభివృద్ధి చెంది సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నవాజ్, రమేష్, రంగయ్య, శ్రీనివాస్ పూర్వవిద్యార్థులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి దోకూరు ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సాయం



**(తలకొండపల్లి మే23/ ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండలం లోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కూరాకుల మల్లేష్ ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకురి ప్రభాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం తనతో పాటు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రవి కిరణ్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ భాల మైసయ్య మహేష్,నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**(తలకొండపల్లి మే23/ ప్రజా జ్యోతి)** తలకొండపల్లి మండల పరిధి చంద్రధన గ్రామానికి చెందిన నిదురం సూరయ్య బుధవారం మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ విషయాన్ని చంద్రదన గ్రామ లిస్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000 రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బేగరి రాములు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,కటికెల శేఖర్ యాదవ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం యాదయ్య,ఉపాధ్యక్షులు నిదురం చెన్నయ్య,కటికల మల్లేష్ యాదవ్,వనం నర్సింహ,పాలది రామయ్య,నిదురం యాదయ్య,గణేష్ యాదవ్,ఆవుల బాల కిష్టయ్య,నిదురం రాఘవేందర్,చందు యాదవ్,శివ కుమార్, నిదరం యాదయ్య, నిదరం చెన్నయ్య,మల్లయ్య, రాజయ్య, నార్ల శ్రీనయ్య, మారమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** నేడు మండల పరిధిలోని 11 కెవి ఫీడర్ల పరిధిలో మూడు గంటల స్వల్ప వ్యవధి పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సందీప్ కుమార్ గురువారం తెలిపారు. 11 కెవి కోల్డ్ స్టోరేజ్ ఫీడర్ పరిధిలోను, 11 కెవి మంతన్ గౌరెల్లి ఏజీఎల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులలో భాగంగా చెట్ల కొమ్మలను తొలగించనుండడంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు. రెండు ఫీడర్ల పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులంతా సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# రోగుల వైద్య సేవల పట్ల అలసత్వం వహించవద్దు

– ఎంపీపీ కొప్పు సుకన్య భాష

– ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలపై అత్యవసర సమావేశం



**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో ఉన్న రోగుల వైద్య సేవలపట్ల అలసత్వం వహించకుండా రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది ముందుండాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ గురువారం వైద్య బృందంతో కలసి వైద్య సేవలపై అత్యవసర సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్నవారికి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఏ విధమైన వైద్య సేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నిమిత్తం వచ్చే వచ్చేవారి నమోదును ఎంపీపీ పరిశీలించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. అనారోగ్యం బారిన పడిన పేద ప్రజల ఆరోగ్యం నిమిత్తమై ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయని ఇందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది రోగులకు సేవలు అందించాలన్నారు. అనారోగ్యంతో ఉన్నవారితో పాటు బాలింతలు, గర్భిణీలకు అన్ని వైద్య సేవల్ని సక్రమంగా అందించాలని ముఖ్యంగా గర్భిణీలు, బాలింతల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. సమావేశంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్‌లో వీధిలైట్ల మరమ్మత్తులు

# చేయించిన బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, మే23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నేతాజీ నగర్ కాలనీలో వీధిలైట్ల సమస్యను జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో దగ్గరుండి మరమ్మతులు చేయించిన కాలనీ అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. శేరీలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ లో గత 20 రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదు.వీధిలైట్లు వెలగకపోవడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు.ఈ సమస్యను కాలనీ అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్



జిహెచ్ఎంసి సిబ్బందికి సమాచారం తెలిపి ఈ సమస్యపై జిహెచ్ఎంసి అధికారులు ఏఈ రాజశేఖర్ సూపర్వైజర్ వనిత సత్వరమే స్పందించి తమ సిబ్బంది పవన్,రాజు,ప్రశాంత్ లను పంపించి వీధిలైట్ల మరమ్మతుకు తగు చర్యలు తీసుకున్నారు.చాలా రోజులుగా ఉన్న ఈ సమస్యను కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జిహెచ్ఎంసి సిబ్బందితో దగ్గరుండి మరీ వీధిలైట్ల మరమ్మతులు చేయించారు.వీధిలైట్లు వెలగడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ వ్యాపారాలను పట్టుకున్న చందానగర్ పోలీసులు

**శేరిలింగంపల్లి,మే23 (ప్రజాజ్యోతి):** చంద్రనగర్ పోలీసులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్, శేరిలింగంపల్లి వద్ద ఇద్దరు డ్రగ్స్ వ్యాపారులను చందానగర్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం15.30 గంటలకు గుమోహర్ పార్క్ సిగ్నల్ చందానగర్ పిఎస్ లిమిట్స్ వద్ద వాహనం తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు హెచ్‌పి పెట్రోల్ బంక్ గుల్‌మొహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఆటోలో నుండి దిగి, మమ్మల్ని చూసి అనుమానాస్పదంగా చందానగర్‌లో భుజాన సంచులతో అక్కడి నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వారిని పట్టుకోగా వారి వద్ద రెండు షోల్డర్ బ్యాగులు ఉన్నాయి. బ్యాగులను తనిఖీ చేయగా, ఘాటైన వాసనతో కూడిన రెండు సీల్డ్ ప్యాకెట్లు కనిపించాయి.వారి ప్యాకెట్లలోని పదార్థం గురించి వారిని ప్రశ్నించగా,వారు అది ఎండు గంజాయి అని తెలిపారు, వారి పేర్లు 1) సయ్యద్ ఇమ్రాన్ %ూ/శీ% సయ్యద్ యూనస్, వయస్సు.23 అని పేర్కొన్నారు. సంవత్సరాలు, ఒసిసి. రామచంద్రపురం, గ్రామము గుల్మోహర్ పార్క్ వద్ద పాన్ షాప్, భాపు నగర్, చందానగర్, ఎన్/ఒ ,ఎం జి రోడ్, భగత్ గల్లి, పటాన్చెరు, సంగారెడ్డి. 2) యెనమల మహేష్ %ూ/శీ% మలాద్రి, వయస్సు: 19 సంవత్సరాలు,: విద్యార్థి, ఆర్/ఓ: ఇంటి నెంబర్. 8- 3-228/678/1009/241, శివమ్మ, పాపిరెడ్డి హిల్స్, ఓం నగర్, ఖైరతాబాద్, హైదరాబాద్, ఎన్/ఓ: శాకవనం (వి) కందుకూరు (ఎం), ప్రకాశం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం.వారి నుండి 950 గ్రాముల ఎండు గంజాయి మరియు 2 మొబైల్ ఫోన్లు మొత్తం రూ.44000/-పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వీరిపై చందానగర్ పోలీసులు ఎన్డీపీఎస్ కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

# ప్రకృతి కన్నెర్ర.. కూలిన ఇల్లు

**పాపన్నపేట,మే 23(ప్రజా జ్యోతి ):** ప్రకృతి కన్నెర్ర చేసింది.ఈదురు గాలులతో గురువారం పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామంలో వడ్ల సంగమేశ్వర్ ఇల్లు కూలిపోయింది. రేకులు గాలికి పక్కన పడ్డాయి. అకస్మాత్తుగా వారి ఇల్లు కూలిపోవడంతో బాధపడ్డారు. గ్రామంలో పలు చోట్ల చెట్లు సైతం నేలకొరిగాయి.పంచాయతీ కార్యదర్శి కుమార్ గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి, ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్నారు.



# ఉపాధి హామీ చట్టాన్ని తొలగించే కుట్ర మానుకోవాలి

– వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య – జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్

ఉపాధి హామీ చట్ట పరిరక్షణకై జిల్లా సదస్సు ఈనెల 29న జరిగే సదస్సును జయప్రదం చేయండి



**యాచారం, మే 23 (ప్రజాజ్యోతి):** ఉపాధి హామీ చట్ట పరిరక్షణకై ఈనెల 29న ఇబ్రహీంపట్నంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, జిల్లా కార్యదర్శి కే జగన్ కోరారు. కొత్తపల్లిలో గురువారం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను అంజయ్య, జగన్ సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చిందని పేదలకు వరంలా దోహదపడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ భవిష్యత్తులో చట్టాన్ని తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టం ప్రకారం రూ. 6 వందలు ఇవ్వాలని ఏడాదిలో 2 వందల రోజులు పని కల్పించాలని అన్నారు. పాత పద్ధతిలోనే గ్రూపులు ఏర్పాటు చేసి కూలీలకు పని చెప్పాలని పని ప్రదేశంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీటన్నిటి నేపథ్యంలో ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కావలి జగన్, వ్యకాసం మండల నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# గత కొన్ని రోజులుగా యెన్కెపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యలు

మైసమ్మ గుడి వెనకాల 100 ఇండ్లకి విద్యుత్

– సమస్యలో వోల్టేజ్ అసలే వేసవి కాలం ఉక్క బోధతో ఉక్కిరిబిక్కిరవుతున్న జనం

**మొయినాబాద్ మే 23 (ప్రజాజ్యోతి)** అసలే వేసవి కాలం. ఉక్క బోత ఉబ్బరింపులతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతుంటే దానికి తోడుగా కరెంటు పోతుంటే పరిస్థితి ఏమిటి ? లో వోల్టేజ్ ఇలా వస్తుంది అలా పోతుంది. దీనితో నరకయాత్రంగా ఉందని జనాలు వాపోతున్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి



గ్రామంలో లో వోల్టేజ్ కారణంగా ఇండ్లల్లో విద్యుత్ పరికరాలు కాలిపోతున్న విద్యుత్ అధికారులకు పట్టడం లేదు. గత కొన్ని రోజులుగా ఈ సమస్య మరింత ఇబ్బందిగా మారింది. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత కరెంటు కోతల ఇబ్బందులు మరింతగా ఎక్కువయ్యాయి. యెన్కెపల్లి గ్రామానికి చెందిన సి ఎల్ నర్సింగ్ రావు. వచ్చి చేసిన ప్రయోజనం లేకపోయింది. ఈ సమస్యను పరిష్కారం చేయాలని గ్రామస్తులు విద్యుత్ అధికారుల పైన మండిపడ్డారు.

## ఐడియల్ ట్యాంక్ వద్ద షాపులు

# పెట్టిస్తానని ప్రతి ఒక్కరి దగ్గర రూ. 20000 వసూలు

– వంద మందికి పైగా మోసపోయిన చిరు వ్యాపారులు

– షాపులు పెట్టనివ్వరు తిరిగి డబ్బులు అడుగుతే బెదిరింపులు

– నన్ను ఎవరు ఏం చేయలేరు అంటున్న గొట్టిపాటి గీత






**కూకట్ పల్లి, మే 23 (ప్రజా జ్యోతి) :** నిరుపేద కుటుంబాలు వారి జీవితాన్ని పోషించడం కోసం రకరకాల కష్టాలుపడుతారు. అలాంటి రోజుల్లోనే నిరుపేదలను సైతం వదలకుండా వారి దగ్గర నుండి షాపులు పెట్టిస్తా...! బండి పెట్టిస్తా....! అంటూ ప్రతి చిరువ్యాపారి దగ్గర 20 వేల రూపాయలు వసూలు చేసి వందల మంది వద్ద లక్షల కొద్ది దండుకున్న సంఘనట చోటుచేసుకుంది. కూకట్ పల్లి రంగదాముని చెరువు ( ఐడిఎల్ )గత పది సంవత్సరాలుగా చిరు వ్యాపారస్తులు స్ట్రీట్ ఫుడ్ దుకాణాలు పెట్టి వ్యాపారాలను సాగిస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం రంగదాముని చెరువు ( ఐడిఎల్ ) సుందరీకరణలో భాగంగా జిహెచ్ఎంసి అధికారులు చెరువు పై ఉన్న దుకాణాలను తొలగించారు. స్థానిక ఎమ్మెల్యే జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి వాటికీ ప్రత్యామ్నాయంగా చిరు వ్యాపారం చేసుకోవడానికి స్థలాన్ని కేటాయించాలని అధికారులను కోరడంతో జిహెచ్ఎంసి అధికారులు ముళ్లకత్య చెరువు సమీపంలో స్థలంలో షాపులు పెట్టుకోవడానికి అనుమతించారు. కానీ ఆల్విన్ కాలనీలో నివాసముంటున్న గొట్టిపాటి గీత అనే చిరు వ్యాపారస్తురాలు కార్తీక్ అనే వ్యక్తితో కలిసి ఐడిఎల్ ట్యాంక్ వద్ద తమకు షాపులు పెట్టిస్తానని మాయ మాటలు చెప్పి ప్రతి షాపు దగ్గర 20 వేల రూపాయలు వసూలు చేసింది. దాదాపు వందమందికి పైగా బాధితుల దగ్గరినుండి లక్షల కొద్దిగా వసూలు చేసినట్టు సమాచారం.

తిరిగి తమ డబ్బులు తమకి ఇవ్వమని బాధితులు అడుగుతుంటే వారిపై గొడవకి దిగి నోటికొచ్చిన బూతు మాటలు మాట్లాడుతూ రాత్రి సమయాలలో వాళ్ళ షాప్ ల వద్ద నానా హంగామా సృష్టిస్తుంది. నన్ను ఎవరు ఏమి చేయలేరు ఎవరు ఎదురు మాట్లాడినా ఎవరు డబ్బులు అడిగినా వాళ్ళ షాపులను తీపిస్తానని భయపెడుతుంది అంటున్నారు. గొట్టిపాటి గీత లాంటి వ్యక్తులపైన జిహెచ్ఎంసి అధికారులు, పోలీసులు చర్యలు తీసుకుని బాధితులకు సంబంధించిన డబ్బులను ఇప్పించి వారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా చిరు వ్యాపారస్తులు కోరుతున్నారు.

## 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో భోజన వితరణ





**మల్కాజిగిరి, మే 23, (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి కి చెందిన "సురభి వారధి ఫౌండేషన్" సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరాశ్రయు లైన పిల్లలకు భోజన వితరణ చేశారు. దాత అల్వాల్ కు చెందిన డాక్టర్ కిషన్ సింగ్ సహాకా రంతో ఆయన తండ్రి దివంగత ఠాకూర్ అనం తారం సింగ్ జ్ఞాపకార్థం విజయ్ నగర్ కాలనీ హాస్టల్ అమన్ వేదిక స్నేహఘర్ ఇంచార్జ్ కురు మయ్య పర్యవేక్షణలో అక్కడ ఉన్న 40 మంది పిల్లలకు గురువారం సాయంత్రం భోజన విత రణ గావించారు. ఈ సందర్భంగా సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వ రరావు మాట్లాడుతూ.. సామాజిక సేవే సురభి వారధి ఫౌండేషన్ ఏకైక ధ్యేయమన్నారు. తమ సేవా సంస్థ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సామాజిక సేవలందిస్తున్నట్లు తెలి పారు. తమ స్వంత డబ్బుతో పాటు పలువు రు దాతల అందచేసే ఆర్థిక సహకారంతో పేద లకు వివిధ రూపాల్లో సేవలందచేస్తున్నట్లు ఆయన వివరించారు. నేటి ఈ కార్యక్రమానికి డాక్టర్ కిషన్ సింగ్ దాత గా వ్యవహరించారని తెలిపారు. పిల్లల భోజనాలకి సహకరించి నందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ కిషన్ సింగ్ మాట్లాడు తూ.. ప్రతి ఇంట్లో జరిగే చిన్న చిన్న కార్యక్రమాల కు గుర్తుగా అనాధ పిల్లలకి, వృధాశ్రమాలకి ఏదో ఒక రూపంలో పేదలకు ఉపయోగపడే విధంగా సహాయం అందిస్తే ఆత్మసంతృప్తిని, ఎనలేని సంతోషాన్ని కలిగి స్తుందన్నారు. ఈకార్యక్రమంలో సురభి వారధి ఫౌండేషన్ ప్రతినిధులు జి.వెంకట్ రెడ్డి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే ఆరోగ్యం కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి





**దోమ మే 23 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి రూరల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్లో కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొని ఇరు జట్ల సభ్యులను పరిచయం చేసుకొని,ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అన్నారు క్రీడలు పాల్గొనేవారు గెలుపోటములను సమానంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరి రాంరెడ్డి, మణికంఠ, లింగయ్య, బాలరాజ్, గోవర్ధన్, నర్సింలు, వెంకటయ్య, శివకుమార్, శ్రీనివాస్ గౌడ్, చెన్నయ్య, శ్రీనివాస్,అమ్రేష్ సురేష్, క్రికెట్ అసోసియేషన్ టీం, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### – రైతులు అధైర్య పడొద్దు – జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు



**పాపన్నపేట,మే 23(ప్రజాజ్యోతి):** పాపన్నపేట మండలంలోని కొడుపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ను గురువారం జిల్లా అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ధాన్యం కొలుగోలులో రైతులు అధైర్య పడవద్దని,రైతులకు అండగా ఉంటామని,ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని,జిల్లాలో ధాన్యం సేకరణ ఈనెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు.ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఇతర జిల్లల నుంచి అదనపు వాహనాలు సౌకర్యం కల్పించామని,వాహనాలలో లోడింగ్ ప్రక్రియ నడు-స్తుందన్నారు.దళారులను నమ్మొద్దని,కొనుగోలు కేంద్రంలలో తగు సౌకర్యాలు కల్పించామని తెలిపారు.ఇందులో భాగంగా స్థానిక తహసిల్దార్ లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు.

### అమ్మవారికి పట్టు వస్త్రాలు

## సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత





**హుస్నాబాద్, మే 23 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా పురపాలక సంఘం తరఫున మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే తల్లి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో పట్టణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు కొంకటి నళిని దేవి, బొజు రమాదేవి, కోమటి స్వర్ణలత, పేరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్య, చిత్తారి పద్మ, మ్యాదర బోయిన వేణు,మ్యాదర బోయిన శ్రీనివాస్, గోవింద రవి, దొడ్డి శ్రీనివాస్, గూళ్ళ రాజు, బొల్లి కల్పన, భూక్య సరోజన, జనగామ రత్నమాల, వల్లపు రాజు, మిరియాల రమేష్, వాల సుప్రజ, మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, కో ఆప్షన్ ఆప్షన్ సభ్యులు యండి ఆయూబ్, కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, డాక్టర్ కొంకటి రవి, బొజు రవీందర్, కోమటి సత్యనారాయణ, పున్న సది, బొల్లి శ్రీనివాస్, జనగామ రవీంద్రరావు, పూదరి లక్ష్మీనారాయణ, పూదరి రవీందర్, పచ్చిమట్ల శ్రీనివాస్, నాయకులు పురపాలక సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 65 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత



**కోహెడ, మే 23 (ప్రజా జ్యోతి)** అక్రమంగా నిల్వ చేసిన 65 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం (%ూణూ% రైస్) పట్టుకున్న సిద్దిపేట టాస్కోర్స్ %ుం% కోహెడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోహెడ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో గంట ఎల్లవ్వ, గంట ఎల్లమ్మ, గంట బుచ్చమ్మ, ముగ్గురు కలసి కోహెడ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ..,అధిక ధరలకు విక్రయిస్తూ, అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం డంపు చేసి పెట్టినారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు,కోహెడ ఎస్సై తిరుపతి, సిబ్బందితో కలిసి వ ట్టు కు న్నా రు. కోహెడ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## అధిక వడ్డీ ఆశచూపి రూ.2 కోట్లతో ఉడాయింపు

### – న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితులు

**వేములవాడ, మే 23, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో అధిక వడ్డీ పేరిట ప్రజలను మభ్య పెట్టి రూ.2 కోట్లతో ఉడాయించిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాలలో కెళితే మార్కండేయనగర్ వీధిలోని అంబ భవాని ఆలయంలో మహేశ్ అనే పూజారి పూజలు నిర్వహిస్తుంటారు. ఆలయం పక్కనే శివసాయిరాం అనే పేరిట జ్యోతిష్యాలయం నిర్వహిస్తూ జాతకాలు, జ్యోతిష్యం చెబుతుండేవాడు. అయితే జాతకాలు చూపించుకునేందుకు పూజారి మహేశ్ వద్దకు వచ్చిన వారికి మహేశ్ తో పాటు మరికొందరు స్నేహితులు, బంధువులు అధిక వడ్డీ ఆశ జూపి వారినుంచి అందినకాడికి వసూలు చేశారు. ముందు చెప్పినట్లుగానే ఎక్కువ మొత్తంలో వారికి వడ్డీ చెల్లిస్తుండటంతో ఆశతో రూ. 2 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఇచ్చినవారు ఉన్నారు. మహేష్ కు డబ్బులుఇచ్చిన వారిలో కొందరు ప్రజాప్రతినిధులు, పోలీసు ఉద్యోగులు సైతం ఉన్నారు. ఇలా రూ. 2 కోట్లకు పైన వసూలు చేసిన మహేశ్ ఈనెల మొదటి వారం నుంచి కనిపించడంలేదు. ఆలయంలో పూజలు నిర్వహించ వేములవాడలోని జ్యోతిష్యాలయానికి తాళం వేసి ఉంది. ఫోన్ చేస్తుంటే స్విచ్ఛాఫ్ వస్తుండటంతో అనుమానంతో బాధితులు వారంక్రితం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు ఫిర్యాదు చేశారు. అయితే వేములవాడలో ఉన్న తన ఇంటిని సైతం బంధువులకే రాసిచ్చేశాడని బాధితులు చెబుతున్నారు. రూ.2 కోట్లతో ఉడాయించిన పూజారిని పట్టుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. కాగా మరి కొందరు మహేష్ యాత్రలకు వెళ్లాడని చెబుతున్నారు.